01ATP03F_01ATP03F.qxd 03-12-2024 PM 10:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 04 డిశంబర్ 2024 పేజీలు : 04

-ఎర్రమట్టి గుట్టలు కనుమరుగైపోతున్నాయి
-తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
-భారీ స్థాయిలో మట్టిని కర్ణాటకు తరలిస్తున్న వైనం
-నిద్రమత్తులో మైనింగ్ శాఖ అధికారులు

అధికారుల సమన్వయలోపంతో

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

సర్వేనెంబర్ 161లో జెసిబితో మట్టిని తరలిస్తున్న దృశ్యం , సరిహద్దు చెక్‌పోస్టు వద్ద మట్టిని తరలించడానికి ఏర్పాటు చేస్తుననన ప్రత్యేక దారి

విడపనకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలో మట్టి మాఫియా తన కార్యకలాపాలను విస్తరిస్తూ ప్రభుత్వ భూముల నుండి ఎర్రమట్టిని అక్రమంగా తవ్వి కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్న సంఘటనలు తరుచూ వెలుగులోకి వస్తున్నాయి. హిటాచిల సాయంతో భారీ ఎత్తున మట్టిని తవ్వి టిప్పర్లలో కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, హగరి, చెళ్లగురికి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక టిప్పర్ మట్టి ధర 8 నుండి 10 వేల రూపాయల వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం సాగుచేయ ని ఇచ్చిన భూములు ఎర్రమట్టి గుట్టలకు ఆనుకుని వుండడంతో ఆ భూములను లీజు ద్వారా లేదా వాటిని కొనుగోలు చేసి ఎర్రమట్టి గుట్టలను లక్ష్యంగ చేసుకుని మట్టి మాఫియా తన కార్యకలా పాలను కొనసాగిస్తోంది. మండంలో మట్టి మాఫియా ఒక క్లిష్టమైన సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యగా మారింది. ఈ సమస్య కేవలం అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాకు మించి ప్రభుత్వ వ్యవస్థలోని లోపాలు, అధికార దుర్వినియోగం, స్థానిక సమాజంపై దీని ప్రభావా లకు కూడా సూచిస్తుంది. స్థానిక అధికారులు ఈ అక్రమ కార్యకలాపాలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. కొంత మంది అధికారులు మట్టి మాఫియాతో కలిసి పనిచేస్తున్నారనే ఆరోప ణలు కూడా వున్నాయి. స్థానిక రాజకీయ నాయ కులు ఈ అక్రమ కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. వారు ఈ మాఫియాకు అండదండగా వుండడం వల్ల అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతు న్నారు. మండలంలో మట్టి మాఫియా తన కార్యకలాపాలను విస్తరిస్తూ ప్రభుత్వ భూములను అక్రమంగా తవ్వి కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్న సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మైనింగ్ అధికారుల అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా ఎర్రమట్టిని తరలిస్తూ పక్క రాష్ట్రానికి అమ్ముకుంటున్నారు. మండలం నుండి కర్ణాటక రాష్ట్రంకు 30 కిలోమటర్ల వరకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్ర, కర్ణాటక సరహద్దు చెక్‌పోస్టు ఆనుకుని ప్రత్యేకమైన దారులు ఏర్పాటు చేసుకుని రాత్రి సమయంలో అడ్డంకులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు. రాత్రి సమయంలో హిటాచిల సాయంతో మట్టిని తవ్వి టిప్పర్లలో కర్ణాటకకు తరలిస్తున్నప్పటికి అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడంలో స్థానిక అధికారులు విఫలమవుతున్నారు. బార్డర్ చెక్‌సోస్టు మీదుగా ఈ అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాల వల్ల పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. భూగర్భజలాలు కలుషితమవుతున్నాయి. వ్యవసాయ భూములు నాశనమవుతున్నాయి. భవిష్యత్తు తరాలకు ప్రమాదకరమైన పరిస్థితులు సృష్టిస్తున్నారు. మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా ఇంత పెద్దఎత్తున అక్రమ రవాణా జరుగుతుండడం అధికారుల నిర్లక్ష్యం వల్లే మైనింగ్ అనుమతులు లేకుండా ఈ అక్రమ రవాణా కొనసాగుతోందని స్పష్టంగా తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున అక్రమ రవాణా జరుగుతుండడం అది కూడా మైనింగ్ అధికారులకు తెలియకపోవడం చాలా ఆందోళనకరమైన విషయం. మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. ఈ అక్రమాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు నిబద్ధత లేకుండా వ్యవహరిస్తున్నారని మట్టి మాఫియాకు అండదండలుగా వున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎర్రమట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని, అక్రమంగా మట్టి తవ్వి రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, అధికారులు సమన్వయం లేకపోవడమే ఈ అక్రమాలకు ప్రధాన కారణమని అన్ని శాఖల అధికారులు కలిసి కట్టుగా పనిచేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం వుంది. ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే మట్టి మాఫియా దెబ్బకు ఎర్రమట్టి గుట్టలు కనుమరుగై పోయే అవకాశాలు మెండుగా వున్నాయి.

అపార్ అప్డేషన్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించండి

-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

-సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న విద్యా మంత్రి నారా లోకేష్

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అపార్ అప్డేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. మంగళవారం ఆయన అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సోమవారం అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం కోనాపురం నుంచి గోళ్ల గ్రామం మధ్యలో పొలాల్లో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడానని వారు తమ విద్యార్థుల అపార్ అప్డేషన్‌కు సంబంధించిన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారన్నారు. బెలుగుప్ప నుంచి కళ్యాణదుర్గంకు వెళ్లి రావడానికి చార్జీలు, ఫీజులు, నోటరీ చేయించేందుకు 800 రూపాయల నుంచి 1,000 రూపాయలు ఖర్చు అవుతోందని, ఆధార్ సర్వీస్ సెంటర్‌లో డబ్బులు చెల్లించేందుకు, ఖర్చులు కలిపి మొత్తం దాదాపు రెండు, మూడు వేల రూపాయల వరకు అవుతోందని తెలిపారన్నారు. 30, 35 శాతం విద్యార్థులు నేమ్ ఛేంజ్, డేట్ ఆఫ్ బర్త్ తదితర వివరాల మార్పు చేసుకోవాల్సి ఉందని అందుకు నోటరైజ్ అఫిడవిట్ అడుగుతున్నారని సాధారణ కూలీలు, దిగువ, మధ్య తరగతి ప్రజలు తమ విద్యార్థుల ఆపార్ అప్డేషన్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. దీంతో స్పందించిన మంత్రి నారా లోకేష్ అపార్ అప్డేషన్‌లో నెలకొన్న సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వగా మంత్రి పయ్యావుల కేశవ్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



రాష్ట్ర విద్యాశాఖ మంత్రిను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

స్థానిక చరిత్రను గ్రంథస్థం చేయడం అభినందనీయం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వుంది. ఈ ప్రాంతంలో దేవాలయాలు, ప్రార్థనామందిరా లు, భౌగోళిక వాతావరణం, కొండలు, కోనలు, నదులు, ప్రపంచంలోనే అతి పెద్ద వృక్షంగా వున్న తిమ్మమ్మమర్రిమానును ఎంతో గొప్ప చరిత్ర వుందని ఎస్ఎన్ డాక్టర్ గిరిధర్ ప్రసాద్‌రాయ్ తెలిపారు. ముఖ్యంగా వందల సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయాలు ఆదరణకు నోచుకోకపోవడంతో వాటి పరిరక్షణ కరువైందని ప్రాచీన దేవాల యా లు, ప్రార్థనా మందిరాలు వాటి విశేషాలు వెలుగులోకి తీసుకరావడానికి ప్రభుత్వం స్థానిక ప్రజలు వాటిని పరిరక్షించడం అబివృద్ధి చేయడం జీర్ణోద్ధరణ చేయడం వంటివి జరుగుతాయని అనంతపురంకు చెందిన రచయిత, చరిత్రకారుడు, ఇంటాక్ శాశ్వత సభ్యులు డాక్టర్ ఎస్ఎస్ గిరిధర్‌ప్రసాద్‌రాయ్ తెలిపారు. తగిన సమాచారాన్ని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఎంతైనా వుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలియచేశారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలోని దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు పుస్తకాన్ని వెలువరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పుస్తకంలో ఆయన సందేశం ఇవ్వాల్సిందిగా కోరారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ స్థానిక చరిత్రలను గ్రంథస్థం చేస్తుననన రచయిత ప్రయత్నాన్ని అభినందించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పలు నిర్ణయాలు

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు విషయాలను చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

సభ్యత్వ నమోదును సీరియస్‌గా తీసుకోండి

- గ్రామాల్లో దీనిపై అవగాహన కల్పించండి - కనగానపల్లిలో టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - రాప్తాడు నియోజకవర్గంలో 53 వేలు దాటిన సభ్యత్వాల నమోదు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప రిటాల సునీత ,కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకో వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత పార్టీ శ్రేణులకు సూచించారు. కనగానపల్లి మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలోసభ్యత్వ నమోదుపైసమావేశం నిర్వహిం చారు. ఈసమావేశానికి మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. రాప్తాడు నియోజక వర్గంలో మండ లాల వారీగా సభ్యత్వ నమోదు వివరాలను కార్యకర్తలకు తెలియ జేశారు. రాప్తాడు మండలంలోని 12వేల 738, అనంతపుర రూరల్ 10వేల 766, ఆత్మకూరు 9వేల072, కనగానపల్లి 7వేల 799, రామగిరి 7వేల 404, చెన్నేకొత్తపల్లి మండలంలో 5వేల 876 మంది సభ్యత్వ నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 53వేల 7వందలకు పైగా సభ్యత్వ నమోదైం దన్నారు. ఇప్పటి వరకు అంతా బాగా కష్టపడి పనిచేశారని, అయితే ఇంకా కొన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదు చాలా తక్కువగా ఉందన్నారు. సభ్యత్వ నమోదు చేయిం చుకోవడం వలన కలిగే ప్రయోజనాలు చాలా మందికి తెలియడం లేదని, దీనిపై అవగాహన కల్పించే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తల దేనన్నా రు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే.. రెండేళ్లపాటు బీమా సౌకర్యం ఉంటుందని, అలాగే దుర దృష్ట వశాత్తు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చులకు 10వేలు,పిల్లలకు చదువులకు ఉద్యోగాలకు సహకారం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటా యన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే, వారికి ఉండే గుర్తింపు వేరుగా ఉంటుందన్నారు. ఈ విషయాలన్నీ గ్రామాల్లో వివరించి, నియోజ కవర్గంలో కనగానపల్లి మండలాన్ని అగ్రస్థానంలో ఉండేలా చూసుకోవాలని సునీత సూచించారు.

విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం..

- విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిల్‌లను పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలోని రూస ఆడిటోరియం హాల్‌లో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చగా, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ మాట్లాడుతూ.. ఈ రోజు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కానీ నా దృష్టిలో మీరం తా అత్యంత ప్రతిభావంతులని పేర్కొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో గాయపడి విభిన్న ప్రతిభావంతులైన సైనికులు మాత్రమే ప్రతి సంవత్సరం మార్చి 3వ ఆదివారం ఒక చోట సమావేశం జరుపుకునేవారు. ఈ విష యాన్ని ఐక్యరాజ్యసమితిలో ఆమోదించి అన్నిరకాలుగా విభిన్న ప్రతిభావంతు లైన వారందరూ ప్రపంచ యావత్తు ఈ వేడుకలు నిర్వహిం చుకోవాలని, 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల సంవత్సరము గా ఐక్యరాజ్య సమితి ప్రకటించి, ఆ సంవత్సరములో ఎన్నో కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బో య గిరిజమ్మ మాట్లాడుతూ.. అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతిసంవత్సరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్స వ కార్యక్రంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, శారీరక లోపం ఉన్న, ఈ ప్రపంచంలో చరిత్ర సృష్టించిన లూయిస్ ప్రబెయిలీ లాంటి చాలా గొప్ప వారు ఉన్నారన్నారు. విభిన్న ప్రతిభావంతులైనటు వంటి వారికి మూడు చక్రాల సైకిల్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్భూ కొఠారి, సూపరింటెండెంట్ వెంకట రమణ, విభిన్న ప్రతిభావంతుల సంఘ నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మూడు చక్రా ల సైకిల్‌ను పంపిణీని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- నియోజకవర్గం అభివృద్ధికి రూ.800 కోట్లకు ప్రతిపాదనలు పంపాం

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని పరిటాల రవి కళ్యాణమండపంలో పలు శాఖల అధికారులతో నియోజకవర్గం సమస్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అబి.వృద్ధికి 800 కోట్లు అవరమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నివేది ంచడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నిధులను దశల వారిగా విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్య లను గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే ప్రతి హామీని అమలు చేస్తూ వస్తున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అం తకుముం దు ఎక్కడెక్కడ ఏఏ సమస్య లు వున్నా యో ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ స్థాయి అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమీ షనర్ నయీమ్ అహ మ్మద్, ఎంపిడిఒ శ్రీకాంత్ చౌదరి, టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, జెడ్‌పిటిసి కదిరెప్ప, పట్టణా ధ్య క్షులు బండారు ఆనంద్, నాయకులు బిఎస్ కృష్ణారెడ్డి, గుమ్మనూరు వెంకటేష్, తలారి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో తారాస్థాయిలో అక్రమాలు

-కొత్త పుంతలు తొక్కుతున్న అవినీతి -ఐదుగురు కూలీల వేతనం ఒకే బ్యాంకు ఖాతాకు చెల్లింపు -సామాజిక తనిఖీలో విస్తుపోయే నిజాలు

విడపనకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో అవతవకలు బయటపడ్డాయి. వారం రోజుల పాటు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో అనేక విషయాలు వెలుగు చూశాయి. ప్రతి గ్రామంలోను లోపాలు వున్నట్లు క్షేత్ర పరిశీలకుల వ్యవహారశైలి సక్రమంగా లేనట్లు సామాజిక తనిఖీ విభాగం సిబ్బంది తేల్చారు. మండలంలో 2023-24 ఏడాది జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి జరిగినట్లు వెల్లడైంది. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ వారిగా జరిగిన ఉపాధి పనులపై బహిరంగ విచారణ నిర్వహించారు. జిల్లా అదనపు డ్వామా పిడి సలీంబాషా, అడిషనల్ పిడి సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి రమణరెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ.స్టేట్ రీసోర్స్‌పర్సన్ లక్ష్మినారాయణ, ఎంపిడిఒ షకీలా హాజరై విచారణ చేపట్టారు. మండలంలో 17 గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. 1388 పనులకు గాను మొత్తం 10,90,85,792 రూపాయల నిధులు మంజూరయ్యాయి. కాగా అనేక పంచాయతీల్లో అవినీతి జరిగినట్లు వెల్లడైంది. పాల్తూరు గ్రామంలో 27,81,679 అవినీతి జరిగింది. ఉపాధి కూలీల పనివేతనం ఉపాధి కూలీలకు చెల్లించకుండా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సుభాన్, జనార్దనపల్లి మేట్ జానకిరాముడు ఇరువురు కలిసి అందుకు సంబంధించిన 12,18,323 లక్షలను రైతులకు చెల్లించకుండా రైతుల జాబ్‌కార్డులో కుటుంబ సభ్యులను చేర్చి జనార్దనపల్లి మేట్ జానకిరాముడు తన కుటుంబీకులు, పరిచయస్తుల పేరుపై కాజేసినట్లు స్పష్టమైంది. పని వేతనాలు బ్యాంకు ఖాతాలో పడిన వెంటనే జాబ్‌కార్డులు తొలగించడం, ఇలా 76 జాబ్‌కార్డులు తొలగించినట్లు బయట పడింది. కంప్యూటర్ ఆపరేటర్ సుభాన్ పాల్తూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఇరువురు ఒకరిపై ఒకరు లిఖిత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేసుకున్నారు. సామాజిక తనిఖీల్లో కూడా వారు ఫిర్యాదు అంశాలను వివరించారు. ప్రజావేదిక కార్యక్రమంలో కూడా వారిరువురు ఫిర్యాదు పత్రాలను అధికారులకు అందచేశారు. జాబ్‌కార్డులో ఐదు మంది పనివేతనాలు ఒకరికి ఒక బ్యాంకు ఖాతాకు అమౌంట్ చెల్లించినట్లు తేలింది. ఒకే బ్యాంకు ఖాతా ఆరు, ఏడు జాబ్‌కార్డులకు లింక్ చేసి పేమెంట్ మొత్తం కాజేశారు. హౌసింగ్ బిల్లులు అసలు లబ్దిదారులకు కాకుండా వేరే వారి ఖాతాలకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేశారు. దోనేకల్లు గ్రామంలో దోనేకల్లు నుండి ఆర్.కొట్టాలా పంచాయతీ రోడ్డుకు గాను 4,50,000 రూపాయలను డ్రా చేశారు. కానీ అక్కడ రోడ్డు లేనట్లు తేల్చారు. మండలంలోని అన్ని గ్రామంలో పూర్తిస్థాయిలో జాబ్‌కార్డులు అప్‌డేట్ చేయలేదని తెలిపారు. పంచాయతీల్లో నాటిని మొక్కల్లో రెండు, మూడు మినహా అక్కడ మొక్కలు తేనట్లు తేలింది. ఇందుకు గాను ఉపాధి సిబ్బంది నుండి రికవరీ చేయాల్సిందిగా విచారణ అధికారులు ఆదేశించారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లపై సంబంధిత అధికారులు వెరిఫై చేయకపోవడం కొలతల్లో తేడాలు, మస్టర్లలో కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాలు చెల్లింపులు, మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాలపై మండలంలో 17 గ్రామాలకు గాను అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర పరిశీలకులు దాదాపు 1,19,11,422 రూపాయల వరకు తిరిగి చెల్లించాల్సి అవసరం వందని లెక్క తేల్చారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 03-12-2024 PM 10:46 Page 1

విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలందు ఎదగాలి

డి.హీరేహాళ్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు రాజప్ప

విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లోనూ ఎదగాలంటే విద్య ప్రధాన ప్రమాణికంగా తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రత్యేక విద్యా బోధకులు తలారి రాజప్ప పిలుపునిచ్చారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రధాన కన్నడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వికలాంగుల సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు వారిలో చైతన్యం నింపి చేయూతనివ్వాలని తెలిపారు. కన్నడ ప్రాథమిక ప్రధాన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే గాని జ్ఞానానికి కాదని వికలాంగులు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ తాము సకలాంగులకు తీసిపోమని ముందు తరాల వారికి స్ఫూర్తిగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.పీ లు మస్తానయ్య, గంగాదేవి, ఫిజియోథెరపిస్ట్ మారన్న, ఉపాధ్యాయ బృందం తేజస్విని, రంగనాథప్ప, బసవరాజు, పంపాపతి విభిన్న ప్రతిభావంతుల బంగారు భవిష్యత్తుకు అవసరమైన అంశాలను వివరించారు. ఇందులో విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు, సాటి విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

నివాళులర్పించి సంతాపం తెలిపిన... వాల్మీకి సంఘం సభ్యులు

డి.హీరేహాళ్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మంగళవారం ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజ ప్ప మిత్రులులతో కలిసి గొల్ల నరసింహప్ప(98) భౌతిక కాయానికి వ్యక్తిగతంగా వెళ్లి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాయదుర్గం పట్టణానికి చెందిన మృతుడు అనారోగ్యంతో సోమవారం రాత్రి తన స్వగృహంలో మృతి చందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు తమ పరివారంతో మృతుడి స్వగృహం కు చేరుకుని నివాళులు అర్పించి ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి సభ్యులు నాయకుల మారె న్న మిత్రులు న్యాయవాది సూర్య జాన్సన్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, వడ్డే వెంకటేశులు ఉన్నారు.

మెట్టు విశ్వనాథ రెడ్డి ని కలిసిన వైసిపి నాయకులు

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డిని మంగళవారం మధ్యాహ్నం బొమ్మనహాల్ మండలం వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మండలంలో ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని తమకు ఎల్లప్పుడూ ఫోన్ ద్వారా కూడా అందుబాటులో ఉంటానని నిర్భయంగా మెట్టి విశ్వనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ పరిష్కరిస్తాన తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఫోన్ ద్వారా కూడా అందుబాటులో ఉంటానని మండలంలో నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని, ఫోన్ ద్వారా కూడా అందుబాటులో ఉంటానని, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బసప్ప, కోటేశ్వర్ రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ గౌడ, నుంకేష్, కొత్తపల్లి కాశీనాథ్, తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యానికి నిండు గర్భిణి మృతి

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణం కళ్యాణమఠం స్కూల్ సమీపంలోని ట్రైలరింగ్ పనిచేసుకొంటూ జీవనం కొంసాగిస్తున్న జ్యోతి అనే నిండు గర్భిణీ అనంతపురం సర్వేజనా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు కోల్పోయిన విషాధకరమైన సంఘటన చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని కాపురముంటున్న మంజునాథ జ్యోతి దంపతులకు ఇద్దరు పిల్లలు మూడోసారి గర్భం దాల్చడంతో గౌడాలేఔట్ లో ఉన్న పి హెచ్ సి ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకొన్నారు. అక్కడున్న డాక్టర్ల సలహామేరకు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అక్కడ రక్తం తక్కువ ఉందని రక్తం ఎక్కించారు. మరుసటి రోజు ఇంజక్షన్ ఇచ్చారు. ఇంజక్షన్ వికటించడంతో దీంతో ఆమెను ఐసీయూ కి తీసుకెళ్ళి కడుపులో ఉన్న బిడ్డను తీయగా అప్పటికే శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. మరికొద్ది సేపటికే తల్లికూడా మృతిచేందింది. వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్లే రెండు ప్రాణాలు కోల్పోయామని, మంజునాథ కన్నీటిపర్యంతమయ్యారు. ఘటనపై పూర్తి విచారణ చేసి రెండు నిండు ప్రాణాలు పోవడానికి కారకులైన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

తుఫాను ప్రభావం నుండి పంటలపై రైతులకు అవగాహన

బ్రహ్మసముద్రం డిసెంబర్ 3 ప్రభాతవార్త

పాలం పిలుస్తుంది కార్యక్రమం దృశ్యం

మండలం భైరవాని తిప్ప రైతు సేవ కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారిణి సరిత గారు మాట్లాడుతూ మొక్కజొన్న పంట ప్రస్తుతం 15 రోజులు నుండి 30 రోజులు పంట ఉన్నది. దీనికి పై పాటుగా విత్తిన 20 25 రోజులు మధ్య 50 కిలోల యూరియా 4550 రోజుల మధ్య 50 కిలోల యూరియా 60 65 రోజుల మధ్య 50 కిలోల యూరియా వాడవలెను. కత్తెర పురుగు నివారణకు లింగాకర్షన బుట్టలు ఎకరానికి నాలుగు పెట్టవలెనన్నారు. దీనివల్ల పురుగు యొక్క ఉధృతి తెలుసుకోవచ్చన్నారు. .బ్రహ్మసముద్రం మండల పరిధిలోని రైతులు 2024 రబి పంట కాలానికి సాగు చేసిన పంటలకు ప్రీమియం చెల్లించి వేరుశనగ పంట ఎకరానికి శ్రీ 480/ , జొన్న ఎకరానికి 315 రూపాయలు,టమోటా 1600, మొక్కజొన్న ఎకరానికి 525 రూపాయలు, చెల్లించి భీమా పొందగలరు అని తెలియ జేయడం జరిగింది. కార్య క్రమం లో తినివీ నంద కిరణ్ రైతు సేవ కేంద్రం సిబ్బంది సాయి తేజ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

వేంకటరమణుని సేవలో రమానందన్

- రథం మరమ్మతులకు రూ. 1.50 లక్షలు



నగదు అందిస్తున్న రమానందన్‌స్వామి

హిందూపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

హిందూపురం లో ప్రసిద్ధిగాంచిన పురాతనమైన శ్రీ పేట వేంకటరమణస్వామి దేవస్థానం రథం మరమ్మత్తులకు తన వంతు విరాళంగా లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కరణం రమానందన్ రూ.1,50,116 అందజేశారు. మంగళవారం ఆలయ ఇ ఓ నరసింహమూర్తి, అర్చకులు రామాయణం. చరణ్, ఆలయ సిబ్బంది శివశంకర్ సమక్షంలో అందించటం జరిగినది. కార్యక్రమంలో భగీరథి నవీన్, సూర్యనారాయణ, హనుమంతు పాల్గొన్నారు.

దివ్యాంగుల దినోత్సవంలో సేవాభావం

హిందూపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

పుస్తకాలు అందిస్తున్న డైరెక్టర్ ఐశ్వర్య

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వివేకానంద మిలీనియం స్కూల్ డైరెక్టర్ ఐశ్వర్య అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంజీఎం పాఠశాల ఆవరణలోని భవిత వికలాంగుల పాఠశాల లో జరిగిన కార్యక్రమం లో స్థానిక టీడీపీ కౌన్సిలర్, కాబోయే మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రమేష్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో సకలాంగులకు ధీటుగా దివ్యాంగులు రాణిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఐశ్వర్య విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, స్వీట్లు అందజేశారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించండి -మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త



రికార్డులు పరిశీలిస్తున్న చైర్మన్

వివిధ సమస్యల పరిష్కారం కోసం నచివాలయాలకు వచ్చే ప్రజల నుంచి ఫిర్యాదులను రికార్డుల్లో నమోదు చేసి నిర్ణీత గడువు లోపు వరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్స్ పట్టికను పరిశీలించి పలు సూచనలు చేశారు.

చినుకు పడితే చిత్తడే పట్టించుకునేది ఎవ్వరు?

బ్రహ్మ సముద్రం.డిసెంబర్.3. ప్రభాతవార్త

ప్రధాన రహదారి గుంటల్లో వర్షం నీరు చేరిన దృశ్యం

మండల పరిధిలోని బైరసముద్రం గ్రామము నందు ప్రదానరహదారిలో వర్షం వచ్చిందంటే రోడ్డంతా చిత్తడిగా మారి బురద మయం అవుతుంది.ప్రజలు వాహనదారులు సదరు రహదారి పై పారాడడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అదియును గాక మురుగు తో విషజ్వరాలు వచ్చి ప్రజలు ఆస్పత్రుల పా లయ్యేంద ుకు కారణాలవుతున్నాయి అదియును గాక పాటశాల ముందరే మురుగు నీరు ఉండటంతో విద్యార్థులు సైతం పాఠశాలకు రావ డానికి జంకుతున్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుగారు మాత్రం గుంటలు లేని రోడ్లు చేస్తామని చెప్పారు.ఇక్కడి ప్రజలు మాత్రం రోడ్ల యందు గుంటలు పడి వర్షం నీరు పడి ప్రజలేమో నానాయిబ్బందుల కు గురవుతున్నారుఊరు మొదటినుండి చివరివరకు వర్ష పు నీరుతో నిండి గుంటల మయమయింది ఇకనైనా అధికారులుస్పందించి కళ్ళూ తెరచి ఈ రోడ్డు కాస్త రిపేరు చేయించి పుణ్యం కట్టుకోండనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

దివ్యాంగ పింఛన్ ఇప్పించండి సారు..ఓ దివ్యాంగుడి ఆవేదన

- వచ్చే వృద్దాప్య పింఛన్ మందులకు సరిపోతుంది అంటూ కన్నీరు

- అనారోగ్యం కారణంగారెండు కాళ్లు తొలగింపు జాలి చూపని అధికార యంత్రంగం పట్టించుకోని ప్రభుత్వాలు

కంబదూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రెండు కాళ్లు లేకపోవడంతో మంచానికి పరిమితమైన సుబ్బన్న

మూడేళ్ల నుంచి మంచంలో ఉన్నాను సారు.. దయచేసి వికలాంగుడి పింఛన్ ఇప్పించండి అంటూ యర్రబండకు చెందిన ఎరుకుల సుబ్బన్న అనే వ్యక్తి అధికారులకు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే.. కంబదూరు మండలం యర్రబండ గ్రామానికి చెందిన ఎరుకుల సుబ్బన్నకు కొద్ది సంవత్సరాలు క్రితం అనారోగ్యం కారణంగా ఆపరేషన్ చేసి రెండు కాళ్లు తొలగించారు. గాయాలు మానినప్పటికీ చాలా ఏళ్ల నుంచికాలకృత్యాలని మంచంపైనే జరుగుతున్నాయి. బయటికి వెళ్లాలన్నా ఒకరి తోడు లేనిదే కదలలేని పరిస్థితి ఏర్పడింది. అయితే సుబ్బన్నకు ఇప్పటికే వృద్దాప్య పింఛన్ వస్తున్నప్పటికీ వచ్చే 4వేలు రూపాయలు మందులకు సరిపోతుందని ఇంటి ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తుందని ఆయన బాధను వ్యక్తం చేస్తున్నారు. తనకున్న మూడెకరాల పొలం కూడా ఆసుపత్రి ఖర్చుల కోసం అమ్ముకోవాల్సి వచ్చిందని వృద్ద దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. అప్పటి నుంచి వికలాంగత్వ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు ఎవరు పట్టించు కోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఈ దివ్యాంగుడు పడుతున్న ఇబ్బందులు పలువురి హృదయాలను కదిలిస్తున్నాయి. విషయం తెలుసుకున్న ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, వెంకటేష్ బాధితున్ని పరామర్శించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దివ్యాంగుడికి డిఎంహెచ్ఓ మెడికల్ పింఛన్ మంజూరు చేయాలని వృద్ద దంపతులు వేడుకుంటున్నారు.

ఎయిడ్స్‌ను అరికడదాం సుఖ జీవనానికి నాంది పలుకుదాం- డి. ర్. శ్రవణ్ కుమార్

డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో టైల్స్ దినోత్సవం ర్యాలీ

డి.హీరేహాళ్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఎయిడ్స్‌ను అరికడదాం ప్రశాంతమైన సుఖ జీవనానికి నాంది పలుకుదామని డాక్టర్ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం ను పురస్కరించుకొని విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది తదితరులతో కలిసిడి.హీరేహాళ్ పి హెచ్ సి వైద్యాధికారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ అవగాహన లోపం వల్లే ఎయిడ్స్ ప్రబల తోందని అవగాహన పెంచుకుంటే అరికట్టడం సులభమని వైద్యాధికారి ఈ సందర్భంగా తెలిపారు. ఎయిడ్స్ రోగులను దూరం పెట్టాల్సిన అవసరం లేదని కలిసి తిరిగిన, కలిసి భోజనం చేసిన ఇబ్బంది లేదని శారీరకపరమైన జాగ్రత్తలు పాటిస్తే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల నుంచి అరికట్టవచ్చని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఎయిడ్స్ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ఎయిడ్స్ వ్యాధి నుండి రక్షించుకోవడం సులభమన వైద్యాధికారి తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను దూరంగా ఉంచొద్దని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటుకోవాలని అప్పుడే మానవ జన్మకు సార్థకరమని వైద్యాధికారి సూచి జ్ఞానం, వైజ్ఞానం సాధించిన మానవులు ఎయిడ్స్ వ్యాధిపై అపోహలు పెంచుకోవడం తగదని సాటి మానవుడిని, అభిమానించాలని, ప్రేమించాలని, వారిలో చైతన్యం నింపి జీవనం సాగించేలా చేయూతనివ్వాలని వైద్యాధికారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి నాజనీన్, ఎం పి హెచ్ ఈ ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ జి.శాంత కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రతాప్, ఫార్మసిస్ట్ శివయ్య, ఆరోగ్య కార్యకర్త శివకుమార్, ఎం. ఎల్. హెచ్. పి. లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో స్కానర్ ఏర్పాటు

దేవాలయంలో ఏర్పాటు చేసిన స్కానర్

లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ నేతృత్వంలో స్కానర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదావు 50 సంతవ్సరాలుగా లేపాక్షి ఆలయంలో హుండీ మాత్రమే వుండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా స్కానర్లు దేవాలయం టెంపుల్ అకౌంట్ పేరున ఏర్పాటు చేయడంతో పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో క్యాస్ ట్రాన్సక్షన్ తగ్గడంతో ఆన్‌లైన్ ట్రాన్సక్షన్స్ కోసం స్కానర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంఇఒ కుళ్లాయప్ప మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారన్నారు. చదువుతో ఉత్తమ ప్రగతి సాధించారన్నారు. దివ్యాంగులను అవమానపరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు దివ్యాంగులను ఉన్నత చదువులు చదివించాలన్నారు. అదేవిధంగా భవిత కేంద్రంలో ఫిజియోథెరఫీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓరియంటల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివిసి గిరి, ఈశ్వరమ్మ, ఇర్షాద్, ఏఇఆర్‌పి నరసమ్మ, ఫిజియోథెరఫిస్ట్ రంగరాయలతో పాటు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

చిలమత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టులోని సమర్థనం దివ్యాంగుల సంస్థలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి తహశీల్దార్ జగన్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి కానీ మనసుకు కాదన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమర్థనం దివ్యాంగుల సంస్థ సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, ట్రైనర్స్ నరసింహమూర్తి, కవిత, ప్లేస్మెంట్ అధికారి ఎరిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

చిలమత్తూరు. డిసెంబర్ 3 ప్రభాతవార్త

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు మండలం భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పద్మ ప్రియ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రత్యేక పిల్లలను సమానంగా చూసుకోవాలని, చాలా మంది దివ్యాంగులు కూడా ఎంతో అభివృద్ధి చెందడంతో పాటు ఉన్నత పదవులు పొందారన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా విద్యను, ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం నుండి వీరికి రవాణా అవసరాల నిమిత్తం ఏడాదికి 3 వేల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు ఆమె తెలియచేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలతో పాటు బహుమతులు అందచేశారు.

దళితులు పట్ల కుల వివక్ష తగదు

- దళిత సంఘాల నాయకులు

గుమ్మఘట్ట డిసెంబర్ 03 ప్రభాతవార్త

నిన్నటి దినమున గుమ్మగట్ట మండలం, గోనబావి గ్రామంలో దళితుల పట్ల వివక్షత గురించి,గౌరవనీయులు గుమ్మగట్ట మండల తహసిల్దార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ దళిత వివక్షత పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఉన్నత అధికారులు మరియు కుల సంఘ నాయకులు లీలీరిళీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానాపల్లి మద్దానప్ప,జిల్లా అధ్యక్షులు బీటీపీ మంజునాథ్ మరియులీళిశిళీ తాలూకా నాయకులు ఆర్ కొత్తపల్లి గోవిందు, ఆలూరు గంగాధర్ అందరూ కలిసి వివక్షత పై అవగాహన కల్పించడం జరిగింది.

రైతులంతా ఈ పంట ప్రీమియం చెల్లించాలి

- అధిక ఎరువులతో పురుగు ఉధృతి పెరుగుతుంది

-పాలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏ,డి,ఏ అల్తాఫ్ అలీ ఖాన్

హిందూపురం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏ,డి,ఏ అల్తాఫ్ అలీ ఖాన్

రైతులంతా బ్యాంకులలో ఈ పంట ప్రీమియం చెల్లించాలని తద్వా రా పంట నష్టపో యిన రైతులకు నష్టపరిహారం వర్తిస్తుందని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరిగి మండలం ధనాపురం, ఎస్ బీరేపల్లి, గ్రామాలలో హిందూపురం ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్ పర్యటించారు ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం, బుధవారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల గురించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు పరిగి మండలంలో రబిలో ప్రధాన పంటలు అయిన మొక్కజొన్న వేరుసెనగ వరి పంటలు వేయడం జరుగుతుందని రైతులు మొక్కజొన్న పంటలో అధిక ఎరువులను వాడడం వలన పెట్టుబడి పెరిగి పురుగుల ఉధృతి పెరుగుతుందని తగు మోతాదులో ఎరువులు వేసుకుంటే పంట మెరుగుదల బాగుంటుందని తెలిపారు రబి సీజన్లో పంటలు వేసే రైతన్నలు వరి వేరుశనగ టమోటా సాగు చేసే రైతులు బ్యాంకులలో ఈ పంట ప్రీమియం చెల్లిస్తే ఒకవేళ పంట నష్టం జరిగిన నష్టపోయిన రైతులకు పట్ట నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని మీరు కట్టవలసిన ఇన్సూరెన్స్ వివరాలు వరి ఒక ఎకరానికి 630 రూపాయలు చెల్లిస్తే పంట నష్టపోయిన రైతుకు 42 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు వరికి ప్రీమియం డిసెంబర్ 31 లోపు చెల్లించాలి వేరుశనగ రైతులు అయితే ఎకరానికి 480 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే పంట నష్టపోయిన రైతుకు 32,000 నష్టపరిహారం అందుతుందని టమోటా రైతులు ఎకరానికి 1600 రూపాయల ప్రీమియం చెల్లిస్తే పంట నష్టపోయిన అనంతరం 32 వేల రూపాయలు పరిహారం అందుతుందని ఈ రెండు పంటలకు ప్రీమియం డిసెంబర్ 15 లోపల చెల్లించాలన్నారు. రైతులు బీమా ఎలా పొందాలి అంటే మీ దగ్గరలో ఉన్న బ్యాంకు లేదా సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ మీసేవ భీమా కంపెనీ ద్వారా నియమించబడిన వ్యక్తులతో రైతులు నేరుగా PMFBY పోర్టల్ నందు నేరుగా బీమా పొందవచ్చు రైతులు బీమా పొందేందుకు కావాల్సిన పత్రాలు బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాస్ బుక్ జిరాక్స్, పంట వేసిన ధ్రువీకరణ పత్రము చెల్లించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ దాసు, నారాయణ, ఏవో విజయభారతి, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత పావని రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

కళ్యాణదుర్గం లయన్స్ క్లబ్‌కు కడప ప్రాంతీయ సదస్సులో ప్రశంస

కళ్యాణదుర్గం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పగడాల మల్లికార్జునను ప్రశంసిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ప్రాంతంలో లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఇటీవల కడప కేంద్రం గా నిర్వహించిన లయన్స్ క్లబ్ ప్రతినిధుల ప్రాంతీయ సమావేశం లో ప్రశంసించారు. ఈ సందర్భంగా వెనుక బడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం లో పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు దివ్యాంగులకు, రోగులకు ఆహార పంపిణీ కార్యక్రమం లాంటి సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ కళ్యాణదుర్గం లయన్ క్లబ్ అధ్యక్షుడు పగడాల మల్లికార్జునను దృశ్యాలువతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ప్రాంతంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 316జె పరిధిలోని ఆరు జిల్లాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బిటిపి లేఔట్ లో బొడ్రాయి నిర్మాణ పూజలు

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

పట్టణం సమీపంలోని బీటీపీ లేఅవుట్ మంగళవారం శ్రీ అయోధ్య రామయ్య ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్చకుల సహకారంతో బొడ్డరాయి నిర్మాణ పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బిటిపి లేఅవుట్ లో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ అయోధ్య సీతారామ ఆలయ నిర్మాణం కోసం ముందస్తుగా అర్చకుల సహకారంతో ఇది విధానాల్లో భాగంగా మంగళవారం బొడ్డరాయి పూజ నిర్మాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంను రాయదుర్గం గౌరవ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సహకారంతో శ్రీ అయోగ్య సీతారామ గుడ

03ATP03_03ATP03.qxd 03-12-2024 PM 11:28 Page 1

కూడేరులో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

కూడేరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

స్తానిక మండల కేంద్రంలోని ఆర్డిటి ఆఫీస్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం భారీ ర్యాలీతో వికలాంగులు ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైకల్యం అనేది మనిషికి మాత్రమేనని మనసుకు కాదని సమాజంలో దివ్యాంగులు ఎంతో మంది వివిధ విభిన్న రూపాలలో ప్రతిభను కనబరుస్తూ ఎదగడం మనం చూస్తూనే ఉన్నామని, వైకల్యం ఉన్నప్పటికీ సమాజంలో అందరితోపాటు సమానంగా ఉన్నప్రతిభను కనపరుస్తూ ఆర్ట్, డ్రాయింగ్, ఉద్యోగం వివిధ వృత్తులలో అనేకరకాలుగా వారికున్న విభిన్న ప్రతిభని కనబస్తూ వివిధ రంగాల్లో ప్రాధాన్యతను సంపాదించడం అందరితోపాటు సమానంగా ఎదగడం ఎంతో గర్వకారణమని అన్నారు.

వికలాంగుల ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూ పించా రు. సమాజంలో అంద రితోపాటు సమానంగా ఉన్నత స్థాయికి ఎదుగు తున్నారని, సమాజంలో వికలాం గుల సకలాంగులకు భిన్న ంగా వైకలా ్యన్ని జయించి ప్రతి భను సాధిస్తూ ఎదగడం వికల ాంగుల యొక్క ప్రతిభ ఎంతో స్ఫూర్తిదా యడం వికలాంగులు సమాజ సేవలో మంచి గుర్తింపు పొందు తూ ఈ పోటీ ప్రపంచ లో ఉన్నతమైన విద్యను అభ్య సిస్తూ ఒక్కొ క్కరూ ఒక్కొవృత్తిలో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డా రని, వికలాంగులు కూడా సమా జంలో తలెత్తుకు తిరితే విధంగా

వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

వారిలో ఉన్నటువంటి ఆత్మస్థైర్య ంతో ఏ ఒక్క వికలా ంగులు కూడా ఆధైర్య పడకుండా ముం దుకు వెళ్లడం గర్వంగా ఉందని ఎంపిడిఓ కుళ్లాయిస్వామి, వికలాంగులను ఉద్దేశించి మాట్లాడారు.

భారతజాతీయ మహిళా సమాఖ్య మహాసభలను జయప్రదం చేయండి

కూడేరు,
డిసెంబర్ 3 ప్రభాతవార్త

: మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్

డిసెంబర్ 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరిగే భారత భారతీయ మహిళా సమాఖ్య 22వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎన్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్ మహిళలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం కూడేరులో కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు కుసంఘటితంగా ఉద్యమించాలనే లక్ష్యంతో సమావేశాలు ఏర్పాటు చేశారని తెలిపారు. కావున జరగబోవు మహాసభలను పెద్దఎత్తున మహిళలు తరలి రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు నారాయణమ్మ, వనజ, గీత, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు I5 తేదిలోపు పంటలకు ప్రీమియం చెల్లించాలి.ఏఓ శశికళ.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 03 ప్రభాతవార్త:

మన్నీలలో పాలం పెలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలం లో పంటలు సాగుచేసుకున్న ప్రతి రైతు రబి క్రాప్ కోసం ఈ నెల 15వ తేదిలోపు పంటలకు తప్పకుండా ప్రీమియం చెల్లించాలని ఏఓ శశికళ రైతులకు తెలిపారు. మంగళవారం అనంత రూర ల్ మండలం మన్నీల, ఉప్పరపల్లి పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ రైతులకు వేరుశెనగ,కంది పంటలలో వచ్చు చీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహలు, సూచనలు చేసి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రైతులు ట్రాక్టర్లు,వాటీ పనిముట్లు కావాలని అధికారులను కోరాగా తప్పకుండా ప్రభుత్వం అందించిన వెంటనే వాటీని రైతులకు అందజేస్తామ న్నారు. వారు రైతులు వేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సావిత్రీ శ్రీనివాసులు,త్రీలోక్ నాథ్,ఏఈఓ మురళికృష్ణ,పం చాయితీ కార్యదర్శి బాబాఫకృద్దీన్,ా ామావతి, విహెచ్ఏలు, విజయభాస్కర్, అపర్ణ, చంద్రశేఖర్,వెటర్నరీ అసిస్టెంట్ శివ,రైతులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను చిన్న చూపు చూడకండి - న్యాయవాది కృష్ణమూర్తి

కదిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మాట్లాడుతున్న న్యాయవాది కృష్ణమూర్తి

విభిన్న ప్రతిభావంతులపట్ల చిన్న చూపు చూడకుండా వారిని గౌరవించాలని ప్రముఖ న్యాయవాది ఎ.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వికలాంగుల భవనంలో మంగళవారం వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.సూర్యనారాయణ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది కృష్ణమూర్తి మాట్లాడుతూ.. వికలాంగులపై జరుగుతున్న అరాచకాలపై చట్టంలోని కొన్ని సెక్షన్లను వివరించారు. వికలత్వం అనేది శరీరానికి తప్పా మనస్సుకు కాదని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. దివ్యాంగులకు అన్నిరంగాల్లో రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంజి, రామాంజులు, గోపాల్‌నాయక్, గంగరాజు, ఆంజినేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ఫెస్ట్‌కు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ప్రిన్సిపాల్

ఎమ్మెల్యేను కలిసిన పాల్‌టెక్నిక్ ప్రిన్సిపాల్

కదిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఈ నెల 4వ తేదిన ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పాలిటిక్‌ఫెస్ట్-2024 సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను మంగళవారం కదిరి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరు కావాలని అన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక చేయూత

అనంతపురం న్యూటౌన్,
డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఆర్థిక చేయూతను అందజేస్తున్న దృశ్యం

.ప్రభుత్వ ఆర్ట్ స కళాశాల ఉర్దూ విభాగానికి చెందిన 17 మంది మైనార్టీ విద్యార్థులకు విశ్రాంతి వృక్ష శాస్త్ర అధ్యాపకులు సలాం ఆర్థిక చేయూత అందించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యా ర్థులకు ఉన్నత విద్య పరంగా ప్రోత్స హించడానికి ఒక్కొక్కరికి రూ.200 చొప్పున అందించారు. ఈ కార్యక్రమం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో జరిగింది. ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఉర్దూ విభాగాధిపతి, జంపీర్ బేగం ఇతర అధ్యాపకులు విద్యార్థులకు ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సా హాన్ని ఇస్తాయని కొనియాడారు.

సకలాంగులకు ధీటుగా వికలాంగులు అన్ని రంగాల్లో రానించాలి - ఎంఈఓ-I జయానాయక్

పామిడి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

చిన్నారులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

వికలాంగులు మనోస్థైర్యాన్ని కోల్పోకుండా సకలాంగులకు ధీటుగా అన్ని రంగాల్లో రానించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఈఓ-1 జయానాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని భవితా కేంద్రంలో సమగ్రశిక్ష సౌజన్యంతో ఐఈఆర్‌టిఎస్ లక్ష్మిప్రసన్న, జ్యోతిల ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-1 జయానాయక్ మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరూ వికలాంగులను చిన్నచూపు చూడకుండా వారితో ప్రేమగా వ్యవహరించాలని సూచించారు. ఎంఈఓ-2 సత్యనా రాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ వికలాంగులు అభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం వారు బుద్ధి మాం ధ్యం వికలాంగులైన చిన్నారులకు బహుమతులను అందజేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ రాధ, ఆయా రసూల్ బి, విశాల ఫెరర్ వికలాంగుల మండల సమైక్య సభ్యులు, బుద్ధి మాంధ్యం వికలాంగులైన చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సవరించాలి -ఎస్‌టియు నేతలు

నినదిస్తున్న ఎస్‌టియు నేతలు

నంబులపూలకుంట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సెలవు రోజుల్లో మినహాయించే విధంగా సవరణ చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థ తయారు చేసిన వందరోజుల ప్రణాళికను ప్రతి ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 1 నుంచి మార్చి 10 వరకు ఉదయం 9:15 గంటల నుంచి సాయంత్రం 4 వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారనితెలిపారు. శని, ఆదివారం సెలవు దినాలలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహజంచాలని ఆదేశించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఉన్నత పాఠవాల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఉన్న సెలవులను వాడుకోవడంలో పరిమితి విధించి, సెలవు దినాల్లో పని చేసేందుకు సిసిఎల్ఇస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహించే విధంగా మార్గదర్శకాలను సవరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు రామానుజులు యాదవ్, జిల్లా కౌన్సిలర్ రమణానాయక్ మురళీ, శివయ్య, సందీప్, గోవర్ధన్‌రెడ్డి, రహీం, షఫి, వెంకటరమణారెడ్డి, జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రబిలో సాగుచేస్తున్న పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరి - పాలం పిలుస్తోంది కార్యక్రమంలో వివరించిన వ్యవసాయ అధికారి

నంబులపూలకుంట,డిసెంబర్ 3 ప్రభాతవార్త

పాలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

నంబుల పూలకుంట మండలంలోని పెడబల్లి (నల్లగుట్ట పల్లి తండా), పికొత్తపల్లి(అలు గుండు వారిపల్లి) గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మ ండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగుం టపల్లి తండాలో 4 ఎకరాలు వేరుశనగ సాగు చేసిన బొజ్జమ్మ పొలాన్ని సందర్శించి వేరుశనగ పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించిక్లుప్తంగా వివరించారు. పంట పూత దశలో ఉన్నందున ఎకరానికి 200 కిలోల జిప్సంను వేదాచల్లి రెండు తవ్వకం జరుపుకోవాలని తెలిపారు. అలాగే రసం పిల్చే పురుగులు, ఆకుముడత పురుగులు, పొగాకు లద్దపురుగులు నివారణఖు ల్యామడా సైహేలో త్రిస్2 మిల్లిలీటర్ల లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని వివరించారు. అలాగే రబిలో సంబంధిత సాగు చేస్తున్న ప్రతి పంటను పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వివరించారు.

ప్రభుత్వ స్థలంలో వేసుకున్న షెడ్డును పరిశీలించిన అధికారులు

నంబులపూలకుంట,
డిసెంబర్ 3 ప్రభాతవార్త

పాలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

కంఠంలో రేకుల షెడ్డు వార్తపై చర్య నిమిత్తం దిన్నేమీదపల్లి గ్రామానికి వెళ్లి షెడ్డు వేసిన వారిని విచారించగా వక్కింటి ఆంజినేయులు, తిరుమలయ్య అను వారు ఆ స్థలం మాదే రేకులు వేసుకోమనిచెప్పినారు అందుకు వేసుకున్నామని తెలిపారు. ఆ స్థలం ప్రభుత్వ స్థలం అందులో ఎవరూ ఆక్రమించ రాదు. అని షెడ్డు తొలగించాలని నోటీసు ఇవ్వడం జరిగింది. వెంటనే షెడ్డు తొలగించక పోతే మీ పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకొని కేసు నమోదు చేయబడునని తెలపడమైంది. తొలగిస్తామని సర్వే చేసి మా స్థలం తెలుపమని కోరినారు. షెడ్డు తొలగించిన తర్వాత సర్వే చేస్తామని తెలపడమైంది.

ప్రభుత్వ చౌక ధాన్యంను సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి

యాడికి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న చంద్రశేఖర్‌రాయల్

మండలంలోని ప్రభుత్వ చౌకధాన్యం కేంద్రాల్లో వినియోగదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంగళవారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి చంద్రశేఖర్‌రాయల్ వినతిపత్రం అందచేశారు. ప్రతి నెలా ప్రభుత్వం చౌకధాన్యపు కేంద్రాల్లో బియ్యం, చక్కెర, కందిబేడలు, జొన్నలు, రాగులు పంపిణీ చేయాల్సి వుండగా డీలర్లు రెండు రోజులు మాత్రమే పంపిణీ చేసి అనంతరం కేవలం బియ్యం చక్కెర మాత్రమే పంపిణీ చేస్తున్నారని ఇదేమి అని అడిగితే మాకు సరుకులు అంతే వచ్చాయని బదులు సమాధానం ఇస్తున్నారని మీరు ఎక్కడైనా ఫిర్యాదు చేసుకోండని నిర్లక్ష్యంతా సమాధానం ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా తహశీల్దార్ స్పందించి తమకు మండల పరిధిలోని రేషన్ వినియోగదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

పంటకు బీమా చేయండి రక్షణ కవచం పొందండి - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

రబీ కాలానికి సంబంధించి వాతావరణ ఆధారిత వంటల బీమా చేయించి రక్షణ కవచనాన్ని పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ ప్రకటనలో కోరారు.

తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వలన పంటలు దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని,వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లిస్తారని తెలిపారు.ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరికీ ఈ బీమా పథకంలో చేరడానికి అర్హులని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా సంస్థతో పంటల బీమా కోసం ఒప్పందం చేస్తుందని ఈ సంస్థ ద్వారా పంట నష్టపోయిన రైతులకు భీమా పరిహారం అందుతుందన్నారు. పప్పు సెనగ వేరుశనగ జొన్న మొక్కజొన్న వరి టమేటా పంటలకు వాతావరణ ఆధారిత భీమా వర్తిస్తుందని తెలిపారు. బ్యాంకు ద్వారా పంట రుణాన్ని పొందే సమయంలో బ్యాంకు ఇన్సూరెన్స్ కు సంబంధించిన ప్రీమియం వసూలు చేసి భీమా కంపెనీకి చెల్లిస్తుందన్నారు. ఈ నెల 15వ తేదీలోగా రైతులు తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. వరి రైతులకు డిసెంబర్ 30 తేదీ వరకు ఇన్సూరెన్స్ చేయడానికి అవకాశం ఉందని తెలియజేశారు.

నిజమైన సాగు దారుడిని గుర్తించి ఈ పంట నమోదు చెయ్యాలి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

రబీ 202425 కి సంబంధించి నిజమైన సాగుదారుడిని గుర్తించిఈ పంట నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ అధికారులను కోరారు. ఇందుకోసం ఈ పంట అనే అప్లికేషన్ ఇచ్చామని దీనిపై జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి గ్రామస్థాయిలో శిక్షణ నిర్వహించామని తెలియజేశారు. వ్యవసాయ , అనుబంధ శాఖల సంబంధించి అధికారులకు సమన్వయం చేసుకోని ఈ పంట నమోదులో చేయాల్సినటువంటి అంశాలను అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ రబీ 2024 25 సంవత్సరంలో ఖరీఫ్ 2024 ఈ పంట నమోదులో ఇచ్చినటువంటి మార్గదర్శకాలను పాటిస్తూ ఈ పంట నమోదు చేయవలసి ఉంటుందని, ఈ పంట నమోదుకు 3.1 వర్షన్ అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని అలాగే పంట నమోదు తో పాటు రైతుల యొక్క బయోమెట్రిక్ ని కూడా నమోదు చేయాలన్నారు. ప్రతి రైతు ల పొలాలను జియో కోఆర్డినేటర్ ద్వారా మాత్రమే పంటలో నమోదు చేసుకోవడం జరుగుతుందని ఇందులో పంట సాగు చేసిన రైతుల యొక్క వివరాలను తీసుకోని పంట యొక్క విస్తీర్ణం, పంట రకాలను, ప్రభుత్వ ద్వారా రాయితీ ఇచ్చినటువంటి డ్రిప్, స్ప్రింక్లర్ వంటి వివరాలను ఈ పంట ద్వారా నమోదు చేస్తారని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 25 తేదీ లో పంటల నమోదు రైతు యొక్క ఈ కేవైసీ పూర్తి చేయలని సూచించారు. ఈ పంటలో నమోదు అయిన రైతుల వివరాలను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఐదవ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు జాబితాను ప్రదర్శిస్తామని గ్రామ సభలు నిర్వహించి రైతు లకు తెలియజేస్తామన్నారు.ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 10వ తేదీ లోపల ఏదైనా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించి ఫిబ్రవరి 15 తర్వాత తుది ముసాయిదా జాబితాను సంబంధించిన రైతు సేవా కేంద్రంలో ప్రదర్శిస్తామని తెలియజేశారు . ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి రబీ 202425 కి ఈ పంట నమోదు చేయడనికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానించిన సర్పంచులు

బదిలీపై వెళ్లిన ఎంపిడిఒ, ఇఒఆర్‌డిలను సన్మానిస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 03 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఎంపిడిఒ వీర్రాజు, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు గీత, ఉమాదేవి, కృష్ణవేణి, సుజాతలను స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి గంగాదేవి, జెడ్‌పిటిసి బోగతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎంపిడిఒ, ఇఒఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులకు జెడ్‌పిటిసి, ఎంపిపి, సర్పంచులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ఎంపిడిఒ, ఇఒఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు చేసిన సేవలను మంచి పనుల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామాంజులరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కుళ్లాయప్పనాయుడు, పెద్దనాగరాజు, నారాయణస్వామి, పెద్దటిఒబులమ్మ, నాయకులు సూరి, హరిచంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు - ఎస్ఐ

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

పెద్దవడుగూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. మండలంలోని కొండుపల్లి, కదరగుట్టపల్లి, క్రిష్టిపాడు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించి ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరూ గొడవలకు పాల్పడరాదన్నారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలన్నారు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ తెలియచేశారు.

బదిలీపై వెళ్లిన ఎంపిడిఒ, ఇఒఆర్‌డిలను సన్మానించిన టిడిపి నాయకులు

ఇఒఆర్‌డిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

యల్లనూరు, డిసెంబర్ 03 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఎంపిడిఒ వీర్రాజు, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడులను టిడిపి నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ముందుగా వారికి శాలువాలు, పూలమాల లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు, సదాశివరెడ్డి, సర్పంచు కుళ్లాయప్పనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామోత్సవంలో అయ్యప్ప వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారి

అయ్యప్ప వేషధారణలో చిన్నారి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన శ్రీఅయ్యప్పస్వామి గ్రామోత్సవంలో అయ్యప్ప వేషధారణలో చిన్నారి వర్షిణి అందరిని ఆకట్టుకుంది. ముందుగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీమహాగణపతి, బాలసుబ్రమణ్యం సహిత శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో సప్రభాతసేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, స్వామివారికి మహాభిషేకం, అర్చనలు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, సకల దేవతా హోమాలు, అయ్యప్పస్వామి మూలమంత్ర హోమాలు నిర్వహించారు. రాత్రి కేరళ పంచవాయిద్యములచే శ్రీఅయ్యప్పస్వామి గ్రామోత్సవం కన్నులపండువగా జరిగింది. గ్రామోత్సవంలో చిన్నారి వర్షిణి అయ్యప్ప స్వామి వేషధారణలో అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ గ్రామోత్సం లో అయ్యప్ప మాలదారులు, శివస్వాములు, పెద్దవత్తున భక్తులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించండి - జె.సి

వైద్యులతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్,
డిసెంబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఓపి కోసం బారులు తీరిన ప్రజలను చూసి జె.సి వారు కూర్చోవడానికి తన సొంత నిధులతో కుర్చీలు ఏర్పాటు చేస్తానన్నారు. పెండింగ్‌లో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

బాధితులను పరామర్శించిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

దాడిలో గాయపడి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పరామర్శించారు. విషయం తెలుసుకున్న రమేష్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని గాయపడిన శ్రీనివాసులు, హోజిబాషలను ఆయన పరామర్శించారు.

సపోజ్ క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న కమలమ్మ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 18వతేదీన జె.సి సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించే సపోజ్ క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయాలని క్రైస్తవ సంఘం నాయకులు నియోజకవర్గంలోని ఫాస్టర్లను కోరారు. మంగళవారం స్థానిక సుంకులమ్మపాలెం సిఎస్ఐ చర్చిలో సంఘం నాయకులు, ఫాస్టర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులను ఒకచోట చేర్చి ఐక్య క్రిస్మస్ వేడుకగా జరపాలనదే జె.సి సోదరుల ముఖ్య ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ జోసెఫ్, యోసేవు, విల్సన్, జయరాజ్, ఏలియా, పాల్ కిరణ్, థామస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మాల కార్పోరేషన్ డైరెక్టర్ కమలమ్మ, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, సురేష్, బింగి ప్రభాకర్, పావురాల శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

బహుమతులు అందచేస్తున్న ఎంఇఒ కాశెప్ప

విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల 4, భవిత కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫాదర్‌ఫెర్రర్ విగ్రహానికి పూల

04ATP03_04ATP03.qxd 03-12-2024 PM 10:57 Page 1

విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ

.శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయినవారిపల్లి గ్రామంలో మంగళవారం టిడిపి మండలకన్వీనర్ గుత్తా ఆదినారాయణ మనవడు గుత్తా శరత్,గుత్తా బిందుల కుమారుడు గుత్తా రిశాంక్ మొదటి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్.రాజు, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి శాలిని, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయితీ రాజ్ సభ్యులు డేగల కృష్ణమూర్తి,జిని బాబు, గంగాధర్, చితంబర దొర, కుళ్లాయప్ప, సి.వెం కటేష్, ఎం.ఆదినారాయణ, మాసుల్ చంద్రమోహన్, పట్నం నగేష్, గుర్రం లక్ష్మినారాయణ, బండి పరుశురామ్, చిన్నజలాలపురం సుధాకర్, బండమీదపల్లి చెండ్రా యుడు, కాలయ రమణ యాదవ్, బోయ సత్యనారాయణ, బండి వెంకట నారాయణ, అమర్‌నాథ్‌రెడ్డి శంకర్‌నా రాయణ, తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

గుత్తా ఆదినారాయణ కుటుంబ సభ్యుల తో ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్.రాజు

రైతాంగాన్ని ఆదుకోండి..ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

జిల్లాలోని రైతాగం అతివృష్టి, అనావృష్టితో తీవ్రంగా నష్టపోయారని, రైతాంగాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలని శాసనమండలి సభ్యులు శివరామిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని మండ లాలలో కరువు ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఏడు మండలాలను మాత్ర మే ప్రకటించడం దురదృష్టకరమన్నారు. అతివృష్టి అనావృష్టితోపాటు తుఫాను వల్ల మేఘాలు కమ్ముకుని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కంది, మిరప, పప్పుశనగ పంటలు తుఫాను ప్రభావంతో మేఘాలు కప్పుకోవ డం వల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికారులు నష్టాన్ని అంచనా వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతుల ను పట్టించు కోవడం లేదని విమర్శించారు. వరికి మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని టిడిపి ఎమ్మెల్యేలు సైతం డిఆర్‌సిలో కోరినా ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. మద్దతు ధర ప్రకటించక పోవడం వల్ల దళారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారని గిట్టు బాటు ధర లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందన్నారు. దీంతోపాటు తేమశాతం పేరుతో దళారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారని తేమ శాతం తగ్గించి మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేసేలా దృష్టి సారించాల న్నారు.రైతే రాజు అన్నదాత సుఖీభవ అంటూ రైతులను పొగుడుతారని, నష్టపోతున్న రైతుల ను మాత్రం ఆదుకోర న్నారు. గత ప్రభుత్వంలో ఏ సీజన్‌కు ఆ సీజన్‌కు పంట నష్టపరిహారం, భీమాను అందించడంతోపాటు రైతు భరోసా ద్వారా రూ.13500 ప్రతియేటా చెల్లించి రైతన్నలకు తోడుగా జగన్‌మోహన్‌రెడ్డి నిలి చారన్నారు. అయితే అన్న దా త సుఖీభవ ద్వారా రూ. 20వేలు అధికా రంలోకి రాగానే ఇస్తామన్న కూటమి నేతలు ఆరు నెలలు గడుస్తున్నా అన్నదాత సుఖీభవ ద్వారా చెల్లించకుండా రైతులను మోసం చేస్తున్నార న్నారు. అదే విధంగా గతంలో మిర్చి ధర రూ.35వేలు ఉంటే నేడు రూ.16 వేలనుంచి రూ. 20వేలు మాత్రమే ధర ఉందని మిర్చి రైతాంగాన్ని కూడా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

తన సొంత పనులు చేయలేదని...విద్యార్థిని చితికిబాదిన టీచర్...!

విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పిన విద్యార్థిని - పాఠశాలకు వచ్చి టీచర్ మదమంచి శైలజతో గొడవ పడిన తల్లిదండ్రులు - కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఘటన - గత ఎడాది కూడా ఒక విద్యార్థిని పెన్నుతో పొడిచిన వైనం - ఆ టీచర్ మొదటి నుంచి వివాదస్పదమే అంటున్న పలువురు ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

తను చేయాల్సిన పనులను చేయలేదనే కారణంతో ఓ విద్యార్థిని ఓ టీచర్ చితికిబాదిన ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే...కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సోషియల్ టీచర్ మద మంచి శైలజ తను చేయాల్సిన పనులు యాప్‌లో విద్యార్థుల అటెండెన్స్ వేయడం, మార్కులు దిద్దడం, ఆ మార్కులను ఎంటర్ చేయడం, తదితర తన సొంత పనులను 8వ తరగతి విద్యార్థిని స్నేహాలతతో చేయిస్తుంది. అయితే ఆ విద్యార్థిని ఆ పనులను చేయనని మంగళవారం చెప్పడంతో ఆ టీచర్ కోపంతో ఐరన్ స్కేల్‌తో చితికిబాదింది. దీంతో విద్యార్థిని ఆ నొప్పులకు తట్టుకోలేక విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో వాళ్లు పాఠశాలకు వచ్చి హెచ్ఎం వద్దకు ఆ టీచర్‌ను పిలిపించి గొడవ పడ్డారు. తమ పాపను ఎందుకు కొట్టావని, అసలు కొట్టడానికి మీకు హక్కు ఎవరు ఇచ్చారని, మీరు కొట్టడానికే ఉన్నారా? లేక చదువు చెప్పడానికి ఉన్నారా?, మీకు లక్షల జీతం ఇస్తుంది కొట్టడానికేనా అని ప్రశ్నించారు. మా పాపకు సోషియల్ సబ్జెక్టు చదువే చెప్పవద్దని, అసలు చదువు రాకపోయినా పర్వాలేదు కానీ నువ్వు కొట్టొద్దని, ఇంకో సారి ఇలా జరిగితే మాత్రం పద్దతి బాగుండదని తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. అయితే ఆ టీచర్ తాను కొట్టలేదని చెబుతూ తప్పించుకోవడానికి ప్రయత్నించింది. అయితే ఆ టీచర్ గతంలో కూడా పదో తరగతి విద్యార్థిని హేమవతిని బాల్ పెన్నుతో పొడిచిందని, దీంతో రక్త గాయం కావడంతో అప్పుడు కూడా ఆ విద్యార్థిని తల్లిదండ్రులు వచ్చి ఆ టీచర్‌తో గొడవ పడ్డారని, అప్పుడు ఇంకొసారి అలా చేయనని ఆ టీచర్ చెప్పి. ..ఇప్పుడు మళ్లీ అలాగే చేసిందని హెచ్ఎం నారాయణ తెలిపారు. ఆ టీచర్ ఆ పాఠశాలలో పనిచేసిన కాలంలో ప్రతి ఎడాది సోషియల్ సబ్జెక్టులో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని, ఇందుకు ఆమె సరిగ్గా చదువు చెప్పడం లేదని, తనకు సంబంధం లేని విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటూ చాలా ఏళ్లగా పాఠశాలలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేస్తున్న ఆయాలు, వాచ్‌మెన్‌లను తొలగిం చాలని వారిని వేధిస్తుందని, అలాగే వారి నికులం పేరుతో దూషిస్తుందని, ఆ వేధింపులు తాళలేక వారు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, అయినా కూడా ఆ టీచర్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని హెచ్ఎం చెబుతున్నారు. అసలు ఆ టీచర్ సరిగ్గా చదువు చెప్పడం మానేసి లేనిపోని సమస్యలను క్రియేట్ చేసి ప్రశాంతంగా ఉన్న మంచి పాఠశా లకు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ప్రవర్తిస్తుందని, ఇలాంటి టీచర్‌పైన విద్యాశాఖ ఉన్నతాధి కారులు విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసు కోవాలని పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అయితే దీనిపై విద్యా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

ః కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల

ఆ టీచర్‌పై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం ః డీఈవో ఎం.ప్రసాద్ బాబు – కెఎస్ఆర్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ మదమంచి శైలజ ఆయాలు, వాచ్‌మెన్లను వేధిస్తూ, కులం పేరుతో దూషిస్తుందని ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే తను చేయాల్సిన పనులను విద్యార్థినులతో చేయించడం, అలా చేయని విద్యార్థినులను కొట్టడం, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తుండటంతో పాటు అన్ని విషయాలపై సమగ్రంగా విచారణ చేసి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

వైసీపీ నుంచి టిడిపిలోకి పెద్దఎత్తున చేరికలు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్ఆర్‌సిపి నుంచి పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం సిద్దరాపురం గ్రామంలో వైఎస్ఆర్‌సిపి నుంచి 100 కుటుంబాలు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కారాయ్రలయంలో టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షులు సుధాకర్ యాదవ్‌లు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారికి కండువా వేస్తున్నటిడిపి నేతలు

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రతి పంచాయతీలో బయోమెట్రిక్ తప్పనిసరి

- జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు కార్యాలయంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల విధి నిర్వహణలో వున్న ఉద్యోగులు బయోమెట్రిక్ ఖచ్చితంగా వాడాలని ఆయన తెలిపారు. అనంతరం నార్పల మండలంలో వున్న నార్పల, గూగూడు గ్రామ పంచాయతీల్లో పంచాయతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్ను వివరాలు, హౌస్ టు హౌస్ జియో ట్యాగింగ్ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. మరియు పిఆర్ఒ ఎన్ యాప్ కార్యక్రమంలో బాగంగా చెత్త నుండి సందప తయారీ కేంద్రాన్ని, ఒహెచ్ ఆర్‌పి ట్యాంక్ శుభ్ర తను పరిశీలిం చారు. సేకరించిన తడి చెత్త, పొడి చెత్త తప్ప నిసరిగా ఎస్‌డబ్లుపిసి కేంద్రంలోనే వేయాలని సూచించారు. సచివాల యం ఉద్యోగులు తప్ప నిసరిగా నిర్ణీత కాలంలో బయోమెట్రిక్ హాజరు తప్ప నిసరిగా వేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నార్పల పంచాయతీ కార్యదర్శి శ్యామల, గూగూడు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ఆత్మకూరు,

డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాల్లో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా జరుపు కోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నరసిం హారెడ్డి హాజరైన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులకు దీటుగా దివ్యాంగుల విద్యార్థులు ఎదుగుతున్నారని, ప్రతి తల్లిదండ్రులు దివ్యాంగుల విద్యార్థులను భవిత సెంటర్లుకు పంపించాలని కోరారు.దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుంద న్నారు.ఏనాడు తన అవిటితనాన్ని లెక్క చేయక ముందుకు సాగి విజయం సాధించాలని విద్యా ర్థులకు సూచించారు.ఎంతోమంది దివ్యాంగులు ప్రభుత్వ పదవులు సాధించి తన వృతి ధర్మాన్ని సక్రమంగా నిర్వహిసు ్తన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంఈఓ 2 రామాంజినేయులు, హైస్కూల్ హెడ్‌మాష్టర్ శ్రీనివా సులు,సిబ్బంది మదన్,అరుణకుమారి, విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు

పంట సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోండి

- మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

పంట నమోదు చేస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా రబి సీజన్ -2024, 25లో పంట సాగు చేసిన రైతులందరూ పంట నమో దు మీమీ గ్రామ రైతు సేవాకేం ద్రాల్లో వ్యవసాయ సిబ్బందితో నమోదు చేయించుకోవాలని మం డల వ్యవసాయ అధికారి అన్వే ష్‌కుమార్ తెలిపారు. కావున రైతులందరూ తప్పకుండా తాము సాగు చేసిన పంటలను నమోదు చేయిం చుకోవాలని ఆయన కోరారు.

సమస్యలకు నిలయం 20వ డివిజన్

- డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం అపరిశుభ్రత

అనంతపురం అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం పరిధిలోని 20వ డివిజన్‌లో ఎక్కడ చూసి నా చెత్తాచెదారం అపరిశుభ్రత దుర్గంధాలకు నిలయంగా మా రిందని 20వ డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్ తెలిపారు. గురువారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు వార్డులో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిం దన్నారు. 20వ డివిజన్ సంగమేశ్వర నగర్‌లో శుభ్రత పరిశుభ్రత గురించి ఈరోజు వార్డ్ సచివాలయం ఇమ్యునిటీ సెక్రెటరీని తీసుకెళ్లి అక్కడ ఉన్న సమస్యలు గురించి ముఖ్యంగా వీధిలైట్లు, రోడ్డు మధ్య ఉన్న గుంత లు, డ్రైనేజీ కాలువల శుభ్రత పరమటకు, బోరు నీరు వచ్చు పైప్‌లైన్లకు ఉన్న కొళాయి లీకేజీలను, రోడ్డు ప్రక్కన ఉన్న చెత్తకుప్పల దగ్గర నుంచి చెత్తను తరలించడం, ప్రతిరోజు ఇంటి దగ్గరకు వచ్చి చెత్తను సేకరించుటలో వైఫల్యం చెం దిన సమస్యల గురించి, తదితర వార్డుల్లో ఉన్న సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. త్వరలో సంబంధిత అధికారులు డివిజన్‌లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అన్నారు. ఇందులో 20 డివిజన్ యూనిట్ ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం లక్ష్మిప్ర సాద్, 21వ డివిజన్ యూనిచార్జ్ చెరుకు తోట పవన్, వార్డు సచివాలయ సిబ్బంది, అక్కడ ఉన్న స్థానికులు పాల్గొనడం జరిగింది.

శుభ్రత పరిశుభ్రత నిర్వహిస్తున్న దృశ్యాలు

సనపలో ఘనంగా శ్రీ కనకదాస జయంతి వేడుకలు

సనపలో ఘనంగా కనకదాస జయంతి వేడుకలు

ఆత్మకూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప గ్రామంలో మంగళవారం శ్రీ కనక దాస 537వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ కనక దాస చిత్రపటాన్ని ఊరేగిం పు చేశారు.ఊరేగింపు నందు గొరవ య్యల నృత్యాలు ప్రత్యేక ఆకర్ష్ణీయంగా మారాయి. గ్రామంలో స్థానిక ఎస్ఐ లక్ష్మినారాయణ ఎల్లాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోవస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

.ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ర్యాలీ పాల్గొన్న ప్రభుత్వ అధికారులు

కూడేరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని మండల ప్రభుత్వ అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మంగళవారం మరుగుదొడ్ల దినోత్సవాన్ని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. మరుగుదొడ్లు వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలని వాటిని కచ్చితంగా ఉపయోగించాలని మండల ప్రజలను కోరారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో విసర్జిస్తే వాటి వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువ ఉన్నందు వలన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగిస్తూ శుభ్రత పాటించాలని ఉపయోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేసి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని సామూహిక మరుగుదొడ్లను అందంగా తీర్చి దిద్ది ఉపయోగి స్తూ, వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ మరుగు దొడ్లకు ఉప యోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రాధా కృష్ణ, ఆర్డ్‌బ్ల్యూఎస్ ఏఈ నాగ దివ్య, హెచ్ఎం శ్రీదేవి, పిఈటి అక్కు లప్ప, ఉపాధ్యా యులు అమర్‌నాథ్, వీరనాంాయణస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మాణంపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రేణుకా యల్లమ్మ సొసైటీ ఎన్నికల్లో జగలేటి నాగేశ్వరరావు గౌడ్ విజయం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

శ్రీరేణుకా యల్లమ్మ సోషల్ అండ్‌ఎడ్యు కేషనల్ సొసైటీ ఎన్నికల్లో అధ్యక్షునిగా జగలేటి నాగేశ్వరరావు గౌడ్ విజయవం సాధించారు. నూతన అధ్యక్షులు జగలేటి నాగేశ్వరరావు గౌడ్ విజయానికి సహకరించిన ప్యానల్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు బిసి రమేష్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. సహప్యానల్ పోటీ చేసిన వ్యక్తికి సహకరించిన కిరణ్‌గౌడ్ ప్యానల్ ఓడిపోయినప్పటికీ వారి సలహాలు, సూచనలు తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తామని, శ్రీరేణుకా యల్లమ్మ దేవాలయాన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ ఎన్నికలు నిర్వహించడం ఇష్టం లేనప్పటికీ కొందరి అసహనంతో ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలిచినా అందరూ ఏకతాటిపై ఉండి అభివృద్ధికి కృషి చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతపురం జకిలేటి నాగేశ్వర్‌రావుగౌడ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు కృషి చేసిన కుటుంబ సభ్యులందరికీ ప్యానల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు డాక్టర్ శంకర్‌గౌడ్, హరిబాబు, కుళ్లాయిస్వామి, ప్యానల్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జగలేటి నాగేశ్వరరావు గౌడ్

గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ త్వరగా కోలుకోవాలి

- వైసిపి రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి

పామిడి,

డిసెంబర్ 3 ప్రభాతవార్త

వెన్నునొప్పితో సతమతమవు తూ ఆపరేషన్ చేయించుకున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ వై.వెంకటరామిరెడ్డి త్వరగా కోలు కోవాలని ఆపార్టీ రూరల్ కనీ వ్నర్ పాళ్యం నారాయణరెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని మంగళవారం కలిసి వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైవిఆర్ కుటుంబానికి పామిడి మండలంతో ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని ఇక్కడి ప్రజలు ఎలాంటి సమస్యను తీసుకెళ్లినా ఆయన తక్షణమే స్పందించి పరిష్కరిచటం జరుగుతుం దన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట రామిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రజాభ్యున్నతికి పాటుపడ్డారని ఈ క్రమంలో పామిడి అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక నిధులతో పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పార్టీ నిర్మాణం కార్యకర్తల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న వై.వెంకట్రామిరెడ్డి త్వరలో కోలుకోవాలని ఆయన దేవున్ని ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస ఫూర్తిగా వేడుకుంటున్నట్లు పాళ్యం నారాయణరెడ్డి వెల్లడించారు.

గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్‌ను కలిసిన పాళ్యం నారాయణ

మడకశిర ఎమ్మెల్యే రాజును కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు ఓబులేసు



ఎంఎస్.రాజుతో ఎమ్మార్పిఎస్ నాయకులు ఓబులేసు

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

నాయినవారిపల్లి విందు కార్యక్రమానికి వెళ్తున్న సందర్భం గా మంగళవారం శింగనమల మండల కేంద్రంలో మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్.రాజును, చిన్న జలాల పురం ఎమ్మార్పిఎస్ నాయకులు ఓబులేసు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు, టిడిపి నాయకులు పెద్ద నాగముని, బోయ చిన్న అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవా రం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. మండల సమాఖ్య అధ్యక్షులు తరిమెల చాకలి నారా యణ, ఆది, మాబుల ఆధ్వర్యం లో ఆర్టిసి బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫాద ర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి లోని దివ్యాంగులు పాల్గొన్నారు.

నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కదిరి-అనంతపురం నూతన బస్సు సర్వీసును ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకం దికు ంట వెంకట ప్రసాద్ మాట్లా డు తూ.. ప్రయాణికులకు మెరు గైన సౌకర్యాలు కల్పించ డమే కూటమి ప్రభు త్వ లక్ష్యం అ న్నారు. సూపర్ సిక్స్ పథకా ల్లో భాగంగా త్వరలోనే మహిళ లకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ మైనుద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రిబ్బన్ కట్ చేసి బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే